నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
27 జులై
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

కోటి ఆశలతో, మరెన్నో ఆశయాలతో కళాశాలల్లో అడుగుపెడుతున్న విద్యార్థుల కలలు నెరవేరకుండానే విషాదాలుగా మిగులుతున్నాయి.. కష్టపడి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఉన్నతమైన స్థానాలలో నిలవాలనుకుంటున్న యువత ఆశలపై ర్యాగింగ్ భూతం నీళ్లు చల్లుతోంది.. కళాశాలల్లో ర్యాగింగ్ పేరిట జరుగుతున్న వేధింపులు తీవ్ర కలకలం రేపుతోంది.. సీనియర్లుగా మార్గదర్శకం చేయాల్సిన వారే పైశాచికత్వం ప్రదర్శించారు.

# ర్యాగింగ్ కలకలం





- ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో ర్యాగింగ్
- ఆరుగ్గురుపై కేసు నమోదు.. ఒకరి అరెస్టు
- ఫిబ్రవరి 2వ తేదీ జూనియర్ విద్యార్థులపై సీనియర్ల దాడి
- పిరుదులపై పైశాచికంగా కర్రలతో విరుచుకుపడ్డ సీనియర్లు
- ర్యాగింగ్ పై స్పందించని పలు విద్యార్థి సంఘాలు..!?



## నరసరావుపేటలో ఆలస్యంగా వెలుగుచూసిన ర్యాగింగ్ భూతం

**నరసరావుపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** పల్నాడుజిల్లాలో శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నాయి. ఇప్పటికే హత్యలు, హత్యాచారాలు చూస్తున్న వేళ విద్యార్థులు కూడా గాడి తప్పుతున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో తాజాగా ఈ ర్యాగింగ్ భూతం ఆలస్యంగా వెలుగు చూసింది. కొంతమంది సీనియర్ విద్యార్థులు తమ జూనియర్ విద్యార్థులను దారుణంగా చిత్ర హింసలకు గురి చేశారు. కర్రలతో పిరుదులపై విచక్షణా రహితంగా కొడుతూ పైశాచిక అనందాన్ని పొందుతూ వికృత చేష్టలకు పాల్పడ్డారు. అయితే ఈ ర్యాగింగ్ ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో జరగ్గా తాజాగా వెలుగులోకి వచ్చింది. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తాజాగా వైరల్ అయింది. నరసరావుపేట శ్రీ సుబ్బరాయ నారాయణ ఎయిటెడ్ డిగ్రీ కళాశాలకు చెందిన హాస్టల్ లో ర్యాగింగ్ వెలుగు చూసింది. కొందరు జూనియర్ విద్యార్థులను సీనియర్లు కర్రలతో కొడుతున్నట్లు వీడియో ఈ బుధవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఈ వీడియోతో తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేసింది. ఈ వీడియోపై

మిగతా 3లో..



# ఆర్వో ప్లాంట్‌లో నీరు సురక్షితమేనా..?



- మినరల్ , ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ పేరుతో ప్రజల త్రాగుతున్న నీరు ఎంతవరకు సురక్షితం..?
- కోట్ల రూపాయలతో వాటర్ వ్యాపారం..
- ప్లాంట్ లపై ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ శూన్యం ..!
- ప్రజల ఆరోగ్యాలు గాలిలో..!!

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** నేడు ఎక్కడ చూసినా, ఏ వీధిలో చూసినా ప్యూరిఫై వాటర్ అంటూ ప్లాంట్ లు దర్శనమిస్తున్నాయి .అవి ఎంతవరకు సురక్షితమో అర్థం కాకపోయినప్పటికీ నిత్యం ప్రజలు వ్యాపార సముదాయాలు,హోటళ్లు ప్యూరిఫై వాటర్ అంటూ ప్రజలకు అందిస్తున్నారు. అయితే అది పరిశుభ్రమైనదా, స్వచ్ఛమైనదా అన్న అనుమానాలు లేకపోలేదు. మినరల్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ఎంతవరకు సురక్షితం అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారుతున్నది. అనేకమంది లక్షల రూపాయలు, కోట్ల

మిగతా 3లో..

## ఆర్.వి.ఆర్ & జె.సిలో ఉత్సాహంగా " ఫేర్వెల్ డే"



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** విలువైన కళాశాల విద్యా సమయం విద్యార్థులకు జీవితంలో మధుర జ్ఞాపకాలను నింపే విధంగా వుండాలని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువు పూర్తి చేసుకొని వెళుతున్న విద్యార్థులకు కళాశాలలోని జూనియర్ విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విభాగాల విద్యార్థులు వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులను సన్మానించుకొని, వారి విద్యా సమయంలో జరిగిన వివిధ విశేష అనుభూతులను గుర్తుచేసుకొంటూ, ఉత్సాహంగా గీతాలాపన, నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులు జీవితంలో ఒక మైలురాయిని దాటారని భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ బాధ్యతలతో సమాజంలో ఉత్తమ పౌరులు కీర్తింపబడాలని విద్యార్థులను కళాశాల ఉపాధ్యక్షులు

మిగతా 3లో..

## పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం.. డ్వామా పిడి



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** పండ్లతోటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రైతులు పండ్ల తోటలు పెంపకంపై ఆసక్తి చూపాలని డ్వామా పిడి ఉమాదేవి అన్నారు. శుక్రవారం ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామంలో పూలు, పండ్ల తోటలను ఆమె పరిశీలించారు. ఉపాధి పథకం ద్వారా మొక్కలు నాటేందుకు గుంతలు తీయడం మొదలుకొని మొక్కలు పెరిగేంతవరకు దాదాపు అన్ని ఖర్చులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని కావున రైతులు పండ్ల తోటలు పెంపకానికి ముందుకు రావాలని కోరారు.అధిక ఫలసాయం పొందేందుకు పూర్తి తోడ్పాటు ప్రభుత్వం నుండి ఉంటుంది అని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో విమాదేవి, ఏ పీ ఓ జయ కుమార్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది రేటూరి కిషోర్ మృతి.



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి ప్రముఖ న్యాయవాది రేటూరి కిషోర్ (56) శుక్రవారం మృతి చెందారు. 1994 లో న్యాయవాది గా తన వృత్తిని చేపట్టిన కిషోర్ ప్రముఖ క్రిమినల్ లాయర్ గా మంగళగిరి నుండి పేరు సంపాదించుకున్నారు. మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా, మంగళగిరి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గాను పనిచేశారు. తొలి నుండి మంగళగిరి లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కి క్రియాశీలకంగాను, గౌరవ సలహాదారుడిగా వ్యవహరించారు. మంగళగిరి కోర్టు పరిధిలో 1996 నుండి ఎం ఆర్ పి ఎస్ కేసులలో ఉచితంగా బెయిల్ పిటిషన్ లు దాఖలు చేయటం తో న్యాయ సేవలు అందించారు. ప్రముఖ న్యాయవాది రేటూరి కిషోర్ మృతికి మంగళగిరి బార్ అసోసియేషన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## శిక్ష సప్తాప్' ని సందర్శించిన విద్యాశాఖ అధికారి



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చింన జాతీయ విద్యా విధానం అమలులోనికి వచ్చి నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భముగా కేంద్ర ప్రభుత్వం ఆదేశలమేరకు రాష్ట్రా సమగ్ర శిక్ష మార్గదర్శకాల ప్రకారం శిక్ష సప్తాప్' కార్యక్రమం జరుగుతున్న గుంటూరు నగరంలోని శ్రీ జలగం రామారావు మెమోరియల్ మున్సిపల్ కార్పోరేషన్ ఉన్నత పాఠశాలను శుక్రవారం గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, పి శైలజ సందర్శించరు. ఈ సందర్భముగా జరిగిన సాంకేతిక నైపుణ్య వినోత్సవం పురస్కారించుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య బోధన చేయాలని, సాంకేతికత నైపుణ్యాలు కల్గివుండాలని విద్యాశాఖ అధికారి శైలజ తెలిపారు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలలో వున్న ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని, విద్యార్థులందరు యూనిఫాంతో పాఠశాలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులందరు సి.యం.పోషణ్ (మధ్యాహ్న భోజనం ఫధకం) తినే విధముగా కృషి చేయాలని 10వ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల దరఖాస్తుల స్వీకరణ

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** 2024 సంవత్సరమునకు గాను గుంటూరు జిల్లా నందుగల అన్ని రకముల ప్రభుత్వ ఉపాధ్యాయుల నుండి సెప్టెంబర్-5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినంను పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయు రాష్ట్ర ఆవార్డులు తోపాటు ఎన్ ఎఫ్ టి డబ్ల్యూ అవార్డులను విడివిడిగా దరఖాస్తులను కోరుతున్నట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి శైలజ శుక్రవారం మీడియా కు తెలిపారు . దరఖాస్తులు ప్రక్రియ ఈనెల 26 నుండి ప్రారంభమై ఆగస్టు 5 తో ముగుస్తుందన్నారు కావున దరఖాస్తులను సంబంధిత మండల విద్యాశాఖాధికారులకు అందించాలన్నారు.

# అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణం పూర్తయితే అమరావతికి ప్రపంచ స్థాయి గుర్తింపు

## మంత్రి నారా లోకేష్.. ఆ దిశగా చర్యలు చేపట్టాలి: ప్రజల ఆకాంక్ష

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** రాజధాని అమరావతిలో కీలకంగా ఉన్నమంగళగిరి కి అంతర్జాతీయంగా గుర్తింపు రావాలంటే క్రికెట్ స్టేడియం ఉపకరిస్తుంది. ఇది తక్షణమే పూర్తవ్వాలంటే బీసీసీఐ 25 కోట్లు మంజూరు చేయాల్సి ఉంది..పులివెందులలో జగన్ మోహన్ రెడ్డి 25 కోట్ల రూపాయల బీసీసీఐ నిధులతో స్టేడియం కట్టించుకున్నారు. 24 ఏళ్ల క్రితం ప్రారంభమైన మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మాత్రం పూర్తి కాలేదు. ఏపీ కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ఊపొందుకుంటున్న ఈ నేపథ్యంలో మంగళగిరిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణాన్ని కూడా పూర్తిచేసి అంతర్జాతీయ మ్యాచ్ లకు వేదికగా మలచడం ద్వారా అమరావతి ప్రపంచ ప్రఖ్యాతి చెందుతుంది. ఐటీ శాఖ విద్యాశాఖ మంత్రి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ఆ దిశగా చర్యలు చేపట్టాలని రాజకీయవేత్తలు సామాజికవేత్తలు క్రీడాకారులు అభిప్రాయ పడుతున్నారు.



# ఉపకార వేతనాలను అందించిన దుగ్గిరాల వన్ సేవ ట్రస్ట్



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల లోనినిమ్మగడ్డ ఫౌండేషన్ జిల్లా పరిషత్ పాఠశాల నందు గ్రామానికి చెందిన దుగ్గిరాల వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలను శుక్రవారం పంపిణీ చేశారు .డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వేతనాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుగ్గిరాల వన్ సేవ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి . చా గర్లమూడి మూడి శ్రీనివాసరావు. గూడూరు వెంకటరావు కే . గిరిధర్ హాజరు కాగా జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతిలో. ఉత్తీర్ణత సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు .అదేవిధంగా డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులకు ఉపకార విత్తనాల ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ. గత దశాబ్ద కాలం నుండి దోస్త్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా దోస్త్ ఆధ్వర్యంలో విద్య క్రీడలు ఆరోగ్యం పర్యావరణం సామాజిక సేవ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక దృక్పథం సహాయ సహకారాలను అందించాలన్నారు. ఉపకార వేతనాలను అందుకున్న విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి గూడూరు వెంకటరావు, కొంగర జోగేంద్ర ప్రసాద్ ,కళాశాల ప్రిన్సిపల్ కొత్త రవీంద్ర, జంపాల నరేంద్ర ,గద్దె వాసు, ఎర్ర మాసు. మృత్యుంజయరావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ .శోభా దేవి,ఉమాదేవి ,ఉపాధ్యాయులు హేమలత, హైమావతి సతీష్ బాబు రవీంద్రబాబు రాంబాబు చంద్రావతి వసంతలక్ష్మి కె సరళ దేవి, వై .పూర్ణచంద్రరావు, విజయ్ కృష్ణ విజయలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు "బాపనపల్లి, బత్తుల, అవ్వారు" ఎంపిక..

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల పరిధిలో ఉత్తమ తెలుగు జర్నలిస్టులు - 2024 కు సంబంధించి వివిధ విభాగాలలో పురస్కార గ్రహీతల వివరాలను శుక్రవారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పురస్కార గ్రహీతల వివరాలను తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మిద్దెల జితేందర్ ప్రకటించారు. మంగళగిరికి చెందిన ముగ్గురు సీనియర్ జర్నలిస్టులు పలు విభాగాల్లో పురస్కారాలకు ఎంపికయ్యారు. పొలిటికల్ జర్నలిజం విభాగం నందు ఆంధ్రప్రభ మంగళగిరి జర్నలిస్ట్ బత్తుల సాంబశివరావు, జంతు సంరక్షణ/ బాల కార్మిక నిర్మూలన విభాగంలో సిటీకేబుల్ జర్నలిస్ట్ బాపనపల్లి శ్రీనివాసరావు, వెటరన్ జర్నలిస్ట్ విభాగంలో అవ్వారు శ్రీనివాసరావు లు ఎంపికయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 40 విభాగాలలో 41 మంది జర్నలిస్టులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన ఉత్తమ జర్నలిస్టులకు హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆగస్టులో జరిగే పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో అవార్డులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆనం చిన్ని వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









## భవిష్యత్ మెకానికల్, సివిల్ రంగాలదే!
### షార్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ గ్రూప్ డైరక్టర్ పీ.గోపీక్రిష్ణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాబోవు కాలంలో ఆటోమేషన్ రంగంలోని మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ రంగాల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని షార్ ( శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ) మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ గ్రూప్ డైరక్టర్ పీ.గోపీక్రిష్ణ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ముఖ్య అతిథిగా విచ్చేసిన షార్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ గ్రూప్ డైరక్టర్ పీ.గోపీక్రిష్ణ మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులకు ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకట్రానిక్స్, రోబోటిక్స్, స్పేస్ క్రాఫ్ట్ డిజైన్‌లో గల ఉన్నత సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. కోర్ ఇంజినీరింగ్, స్పేస్ టెక్నాలజీ రంగాలలో గల ఉద్యోగ అవకాశాలను విద్యార్థులతో పంచుకున్నారు. తయారీ రంగంలో మిగిలిన ప్రపంచ దేశాలు ప్రస్తుతం వెనుకంజలో ఉన్నాయని, మన దేశం తయారీ రంగంలో అగ్రగామిగా నిలవడానికి ఇదే సరైన సమయమన్నారు. రాబోయే రోజుల్లో రోబోటిక్స్, ప్రోడక్ట్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్, మెడికల్ ఇనుస్ట్రుమెంటే షన్ కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆటో మొబైల్స్, వ్యవసాయం, హాస్పిటల్స్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్ని రంగాలలోను రోబోలను వినియోగిస్తారని తెలిపారు. వాహనాలను కూడా రోబోలే నడుపుతాయని పేర్కొన్నారు. ప్రపంచ అవసరాలకు తగ్గట్లు విద్యార్థులు పరిశోధనలకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు నలుగురు అంతకు మించి సమూహాలుగా ఏర్పడి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్ సహకారంతో 80 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- **స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్**
- **శిక్షణ పొందిన "60"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ**
- **కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు**

నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసిన కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు మంగళగిరి టౌన్, జూలై 26: మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 80 మహిళలకు శుక్రవారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 60వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 80 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల మాట్లాడుతూ నారా లోకేష్ స్త్రీశక్తి సభ్యులను తన కుటుంబ సభ్యులు లాగా చూస్తూ వారి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దశాబ్ధాల తర్వాత మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. మహిళా సాధికారత కోసం చంద్రబాబు, నారా లోకేష్ ఎల్లప్పుడు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మండల



తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి దామర్ల పద్మజ, మండల తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు యర్రంశెట్టి సునీత, మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, పట్టణ తెలుగు మహిళా కార్యదర్శి ఉడత లావణ్య, మండల తెలుగు మహిళా కార్యదర్శి గుమ్మడి కోటేశ్వరమ్మ, నియోజకవర్గ అంగన్వాడి సెల్ మహిళా కార్యదర్శి దివి లక్ష్మి, మండల తెలుగు మహిళా నాయకురాలు అంచే విజయలక్ష్మి, మహిళ నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు బహుమతులు అందజేత

**గుంటూరు, మేజర్ న్యూస్** శుక్రవారం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, శ్రీ హరికోట వారి ఆధ్వర్యంలో ఆర్‌విఆర్ కళాశాల, చౌడవరం నందు నిర్వహించిన స్పేస్ ఎగ్జిభిషన్ నందు జరిగిన స్పేస్ క్విజ్ లో 'బాసరా కాన్సెప్ట్ స్కూల్, నల్లపాడు విధ్యార్థులు తమ ప్రతిభ కనపరిచారు వారిలో యస్.కె.సాధిక మొదటి స్థానం, యస్.కె.సమీర్ రెండవ స్థానం సాధించారు. తదుపరి ఐ ఎస్ ఆర్ ఓ శాస్త్రవేత్త , డైరెక్టర్ ఎ.రాజరాజన్ చెతుల మీదుగా బహుమతులు అందుకు న్నారు. వారు సాధించిన విజయానికి బాసరా విద్యా సంస్థల చైర్మన్ సాదినేని మురళీ మోహన్ రావు, డైరెక్ట్ సాదినేని రాధా అభినందనలు తెలియజేసారు.

# ఆర్వో ప్లాంట్‌లో నీరు సురక్షితమేనా..?

(మొదటిపేజీ తరువాయి)

రూపాయలు వెచ్చించి ప్యూరిఫై వాటర్ అంటూ వ్యాపారాలు చేస్తున్నారు. ఆర్వో,ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ నుండి క్యాన్లు వస్తున్న త్రాగునీరు ఎంతవరకు సురక్షిత, స్వచ్ఛమైన నీరేనా ప్రజల నుండి వస్తున్న విమర్శలు. వినిపిస్తున్నాయి. మినరల్ వాటర్ , ప్యూరిఫైడ్ వాటర్ అంటూ నిత్యం క్యానులతో హెూటల్స్ కార్యాలయాలు,గృహాలు, వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు, తదితర సంస్థల వద్ద మనకు దర్శనమిస్తున్నాయి.క్యానుల్లో సరఫరా అవుతున్న నీరు సురక్షితమైనదేనా వీటిని నిత్యం శుద్ధి చేస్తున్నారా .?ఈ క్యానుల్లో ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉన్నట్లు ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఒకవైపు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లపై ప్రభుత్వ పర్యవేక్షణ లేదు మరోవైపు 20 లీటర్ల వాటర్ క్యాన్ 90 పర్యాయాలు కంటే వాడకూడదు, కానీ మూడేళ్లు దాటినప్పటికి అవే క్యాన్లు వినియోగిస్తున్నారు .వీటిపై అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఇలాంటి పరిస్థితులు నెలకొం టున్నాయి. క్యానుల్లో ప్రజలు తాగుతున్న నియోజకవర్గం అంతటా ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సంస్కృతి విస్తరించింది. ఇల్లు, దుకాణాలు, హెూటళ్లు, టీ కేఫ్లు, కార్యాలయాలు ఇలా ఒకటేమిటి ఎక్కడ చూసినా ప్యూరిఫైడ్ క్యాన్ వాటర్ దర్శన మిస్తున్నాయి. ఈ క్యాన్లోనివి మినరల్ నీళ్లు అని, స్వచ్ఛమైనవని సేవిస్తున్నారు. అయితే ఇవి అంత శుద్ధమైనవేనా అనే ప్రశ్న మొదలైంది.

**ప్లాంట్లపై పర్యవేక్షణ లేదు:!**

రూ. కోట్లల్లో వ్యాపారం.. నిర్వహిస్తున్న ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ ఎవరు చేస్తున్నారు? ఈ నీటిని ఎవరైనా నమూనాలను సేకరించి నిర్ధారించి,అనుమతులు ఇస్తున్నారా? ఈ నీళ్లను శుద్ధి చేస్తున్నారా లేదా? ఇవి సురక్షిత నీరేనా? అని చూసేవారు లేరు. కొన్నిసార్లు నీళ్ల క్యాన్లలో ప్రమాదకర బ్యాక్టీరియా ఉన్నట్టు ఫిర్యాదులు కూడా వస్తున్నా ఇలా ప్యూరిఫైడ్రింకింగ్ వాటర్ ప్లాంట్ల పేరిట జరుగుతున్న దోపిడీ సందర్భాల్లో డయేరియా కేసులు నమోదవుతూ ఉండటంతో ఈ నీళ్లపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ నుంచి గృహాలకు చేరే 20 లీటర్ల వాటర్ క్యానన్ను 90 సార్లకంటే ఎక్కువగా వాడకూడదు. కానీ ఇక్కడ మూడేళ్లు దాటినా అవే క్యాన్లను వినియోగిస్తూనే ఉన్నారు.నీటి శుద్ధి ఇలా జరగాలి: ఆర్జే ప్లాంట్ ద్వారా నీటిని శు ద్ధి చేస్తారు. ఆర్డీ అంటే రివర్స్ ఓస్మోసిస్. బోరు నుంచి వచ్చే నీటిలో మోతాదుకు మించి మినరల్స్ఉంటాయి.ఎక్కువ మోతాదులో ఉంటే హాని కలిగిస్తాయి. వీటిలో మ్యాగ్నెషియం రకరకాల సల్ఫేట్స్, బోరాన్, బేరియం, మాంగనీస్ వంటివి ఉంటాయి. ఎక్కువ మోతాదులో మినరల్స్ కలిగి ఉన్ననీటినే భారజలం అంటాం. టీడీఎస్ (టోటల్ డిస్పెన్స్ సాలిడ్స్) అనికూడా అంటాం. వీటిని ఆర్డీ ప్లాంట్లు వడపోత నిర్వహించి భారజలాన్ని సాధారణ జలంగామార్చాలి. వంద లీటర్లను ఆర్డీ ద్వారా ఫిల్టర్ చేస్తే మనకు పది నుంచి 15 లీటర్లు మాత్రమే తాగునీరు వస్తుంది. ఇందులో మూడు దశల్లో వడపోత జరగాలి. ఆర్డీలో ప్రీ ఫిల్టరైజేషన్ సాలిడ్ వాటర్ మొదటి దశ, ఉప్పుశాతాన్ని తగ్గించడం రెండోదశ. ఇకమూడోదశలో బ్యాక్టీరియాను తగ్గించే వడపోతఉంటుంది. ఈ మూడు దశల్లో ఏది సరిగాజరగకపోయినా ఉపయోగం ఉండదు. నాణ్యమైనతాగునీరు కావాలంటే ఈ ఆర్జే ప్లాంట్లలో వాడే ఫిల్టర్లను తరచూ మారుస్తూ ఉండాలి.ఫిల్టర్లు మార్చకుండానే: మినరల్ వాటర్ ప్లాంట్లలో ప్రతి 10 వేల లీటర్ల నీటికి ఒకసారి ఫిల్టర్లు మార్చాల్సి ఉంటుంది. అయితే నిర్వాహకులు నెలల తరబడి వీటిని మార్చకుండానే నీరు సరఫరా చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో బోరు నీరే నేరుగా వినియోగదారులకు సరఫరా అవుతోంది. ఫిల్టర్లు మార్చకపోవడంతో బ్యాక్టీరియా పెరగడం, నాచు వంటివి పేరుకుపోయి ఆ నీరు తాగిన వారు అనారోగ్యం పాలవుతున్నారు.వ్యాధులు సంక్రమిస్తాయి

**శుద్ధి చేయని నీటిని తాగడం..**

వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతాయి. ప్రధానంగా చిన్నారులు, గర్భిణులు ఎక్కువగా ఇబ్బందులు పడతారు. డయేరియా, టైఫాయిడ్, కలరా, హెపటైటిస్ ఏ, డిసెంట్రీ (చీము రక్తంతో విరేచనాలు), కొన్నిసార్లు ప్రాణాపాయం కూడా ఉంటుంది. అందువల్ల నీటి శుద్ధి గురించి అందరూ తెలుసుకోవాలి. టోటల్ డిసాల్వ్ సాలిడ్స్ (టీడీఎస్) 100 నుంచి 300 శాతం లోపు ఉండాలి. ఇది తక్కువైనా, ఎక్కువైనా ఇబ్బందే. అలాంటి నీటిని వాడుకోవడం హానికరం. అందుకే తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించడంతోపాటు తగు జాగ్రతలు తీసుకోవాలి.

**పోటాపోటీ వ్యాపారం : మినరల్ వాటర్కు డిమాండ్**

ఎక్కువగా ఉండడంతో గల్లీకి ఒక ప్లాంట్ ఏర్పాటు చేసి పోటాపోటీగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇక నీటి సరఫరాలోనూ దోపిడీ కనిపిస్తోంది. ప్లాంట్కు వెళ్లి తీసుకుంటే 20 లీటర్ల క్యాన్కు రూ.10 వసూలు చేస్తున్నారు. అదే 20 లీటర్ల క్యాను డోర్ డెలివరీ చేయాలంటే రూ.15 చెల్లించాలి. ఇక ఫస్ట్ ఫ్లోర్, సెకెండ్ ఫ్లోర్ అంటూ ఉంటే ఒక్కో ఫ్లోర్కు ఒక్కో ధర నిర్ణయిస్తూ మొత్తంగా రూ.10 నుంచి రూ.25 వరకు తీసుకుంటున్నారు.అయితే దీనికి నిర్ణీతమైన ధరలు లేకపోవడంతో ఒక్కో ప్లాంట్ వారు ఒక్కోరకంగా వసూలు చేస్తున్నారు. ఈ వాటర్ పండ్లపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతీస్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం అవుతున్నది.

# ర్యాగింగ్ కలకలం..!

(మొదటిపేజీ తరువాయి)

నరసరావుపేట వన్ టౌన్ సీఐ విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి ఈ ఘటన ఫిబ్రవరి నెలలో జరిగిందని తేల్చారు. ఈ కళాశాలలో ఎన్.సి.సి ఉండడంతో తల్లిదండ్రులు పిల్లల్ని చేర్పించేందుకు ఆసక్తి చూపుతారు. ఇటీవల దాచేపల్లికి చెందిన ఓ తండ్రి తన కుమారుడిని ఈ కళాశాలలో చేర్పించాలని చూస్తుండగా అందులో ర్యాగింగ్ ఎక్కవగా ఉందని సదరు విద్యార్థి ఈ వీడియోను తండ్రికి చూపారు. అది కాస్త సామజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ర్యాగింగ్ వ్యవహారం వెలుగు చూసింది. ఈ వీడియోలో ఎన్.సి.సి బ్యాచ్ కి చెందిన పలువురు సీనియర్ విద్యార్డులు జూనియర్లను చిత్ర హింసలు పెడుతున్నారు. సీనియర్లు రాత్రిపూట జూనియర్లను బయట నుంచో బెట్టి ఒక్కొరిని గదిలోకి పిలిచారు. ఆపై వారి రెండు మోచేతులను నెలపై పెట్టించి కర్రలతో పిరుదులపై విపరీతంగా కొట్టారు. దెబ్బలు తట్టుకోలేక విద్యార్థులు ఏడుస్తుంటే సీనియర్లు నవ్వుతూ పైశాచిక ఆనందం పొందారు. ఈ రాక్షస క్రీడకు హాస్టల్ వార్డెన్ సహకరిస్తుంటాడని ప్రిన్సిపాల్ కు తెలిసినా అడ్డుకోలేదని కొందరు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. బయట చెబితే హాస్టల్ నుండి వెళ్లాగొడతామని బాధిత విద్యార్థులు మిన్నగుండి పోయారు. రోడ్డుమీద విచక్షణా రహితంగా హత్య చేస్తేనే ఏమీ చేయలేదు. ఇక కర్రలతో కొడితే ఏమవుద్ది అనుకుంటున్నారు ప్రజలు. ఈ ఘటనపై వన్ టౌన్ సీఐ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన కొంతమంది సి సర్టిఫికెట్ విద్యార్థులు పలువురు బి సర్టిఫికెట్ విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో వేధింపులకు గురి చేశారని, బాధితల ఫిర్యాదుతో పూర్వ విద్యార్థులు ఆరుగురిపై కేసు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేశామని వివరించారు. అయితే ప్రాణాలను బలిగొంటున్న ర్యాగింగ్‌ను అరికట్టాల్సిందేనని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆర్.వి.ఆర్ &జె.సిలో ఉత్సాహంగా " ఫేర్వెల్ డే"

(మొదటిపేజీ తరువాయి)

జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని సూచించారు. విద్యార్థుల అపార మేధాశక్తి విజ్ఞానాన్ని స్వదేశ అభివృద్ధికి వినియోగించాలని, భారతదేశ సంస్కృతి సాంప్రదా యాలను, కుటుంబ గౌరవ విలువలను పెంపొందించుకోవాలని ఈ సందర్భం గా కళాశాల సెక్రటరీ &కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**పొన్నూరు మేజర్ న్యూస్:** రెడ్ క్రాస్ సొసైటీ పొన్నూరు వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నిడు బ్రోలు నందు డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వ్యాప్తి చెందుచున్నందున మన సీజనల్ వ్యాధుల గురించివ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరిగింది. ఈ సీజన్లో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ పొన్నూరు గారు, తహశీల్దార్ R.సూర్య నారాయణ సింగ్ ,ఎంఈఓ K.శ్రీనివాస రెడ్డి,పొన్నూరు అంబేద్కర్ కాలని హెల్త్ సెంటర్ డాక్టర్ అలేఖ్య లు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పొన్నూరు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వి. వి గుప్తా,వైస్ చైర్మన్. ఆర్ కిరణ్,ట్రెజర్రర్ . కె.ఆంజనేయులు,. పి.రవీంద్రనాథ్, జి ఎం ఎస్ గుప్తా,తోట భాను ప్రసాద్, పి.గణేష్ కుమార్, ఎన్. బాలకృష్ణ పలువురు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వలకు మరమ్మతులేవీ?



## చివరి భూములకు సాగునీరు పారేదెలా..





**క్రోసూరు, మేజర్ న్యూస్**

అన్నదాతల పాలిట సాగునీటి కాల్వలు కల్పతరువుగా నిలుస్తాయి అనటంలో ఏమాత్రం సందేహం లేదు. అయితే గత కొన్నేళ్లుగా పైసా మారమ్మత్తులు ఎరగని మేజర్, మైనర్, సబ్ మైనర్ కాల్వలకు నాలుగేళ్ళ క్రితం ఆధునికీకరణ చేపట్టారు.అయితే తు తు మంత్రంగా చేయడంతో కాల్వల దుస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా నెలకొంది.ఈ ఏడాది క్రోసూరు సబ్ డివిజన్లోని కాల్వలు చివరి భూములకు సాగునీరు అందిస్తాయా అనేది ప్రశ్నర్ధకంగా మారింది.క్రోసూరు, ఆచెంపేట మండలాల్లోని పొలాలు కాల్వలకు చివరి భూములు కావటంతో ప్రతి ఏడాది రైతులు తీవ్ర అవస్థలుపడుతున్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే కాల్వలు దుర్భారంగా తయారయ్యాయి.బెల్లంకొండ, ఎర్రపాలెం మైనర్ కాల్వలు గండ్లు పడి ఉన్నాయి.ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించే సంగతి అలా ఉంటే కాల్వల్లో పిచ్చి చెట్లు విస్తరంగా మొలిచి చీట్టాడివిని తలపిస్తు నీరు పోవడం క్లిష్ట తరంగా మారాయి.పిచ్చి చెట్లు, జమ్ము విస్తరంగా పెరిగి కాల్వల రూపం కోల్పోతున్నాయి.అదేవిధంగా కాల్వల్లో తీసిన మట్టిని అక్కడే వేయటంతో చిన్నపాటి సాగునీటి తో కాలవలోకి జరిపోయే పరిస్థితి. కాల్వకట్టలపై చిట్టాడివిలా పెరిగిన చెట్లతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు.సాగునీటి విడుదలకు ముందే మర మ్మతులు చేసి అన్నదాతలకు సాగునీరు అందేలా చూడాలని కోరుకుంటున్నారు. దీనిపై ఏ ఈ ఇబ్రహీం మాట్లాడుతూ కాల్వల మారమ్మతులకు గాను ఇప్పటికే నివేదికలు రూపొందించామని చెప్పారు. నిధులు మంజూరు అయిన వెంటనే పనులు మొదలు పెట్టనున్నామని తెలిపారు.కాల్వల చివరి భూములకు సాగునీరు అందించేలా చూస్తామన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి బోనాలు సమర్పణ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని పట్టణం లోని ముడ్లమురు డౌన్‌లో ఉన్న మహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం మహిళలు బోనాలు సమర్పించారు.కోరిన కిరికలు తీర్చే కొంగు బంగారం మహాలక్ష్మి అమ్మవారుకి ప్రతి ఏటా పొగ్గలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగా ఆషాడ మాసం కావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటుగా మహిళలు బోనాలు సమర్పిచారని కమిటీ పెద్దలు సుంకర శ్రీనివాసరావు తెలిపారు.మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలను వీధుల వెంట ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులు అందరూ తీర్థప్రసాదాలు అమ్మవారికి సమర్పించి స్వీకరించారు. కార్యక్రమంలో అడపాల రాములు, సోము, కోటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, మహిళా భక్తులు మాధవి, భవాని, బుజ్జి, స్వాతి, గాయత్రి ఆదిలక్ష్మి భూదేవి భ్రమరా, దుర్గా, లక్ష్మీ, శ్రావణి, అంజమ్మ, తమ్మిశెట్టి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శవం కనిపిస్తే రాజకీయమే



**వినుకొండ, మేజర్ న్యూస్ :** శవం కనిపిస్తే రాబందు కంటే హీనంగా జగన్ ప్రవర్తన ఉందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు.జగన్?కు దమ్ముంటే రాజకీయ హత్యలకు సంబంధించిన మూడు వివరాలైనా బయటపెట్టాలని డిమాండ్ చేశారు.తన కుంటుంబ సభ్యుల గురించి జగన్ అసత్యాలు చెప్తున్నాడని ధ్వజమెత్తారు. ఇద్దరు రౌడీలు గొడవ పడితే డిల్లీ వెళ్లి గొడవ చేస్తావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయ్ హత్య నిందితులు జగన్ భార్యతో ఫోటోలు దిగలేదా అని నిలదీశారు. జగన్‌తో ఫోటోలు దిగిన వారంతా వివిధ కేసుల్లో నిందితులేనని ఈలెక్కన జగన్‌పై ఎన్ని కేసులు పెట్టాలని ప్రశ్నించారు.

## సాగర్ జలాలను తాగునీటికే వాడాలి

**వినుకొండ, మేజర్ న్యూస్ :** సాగర్ జలాలను తాగునీటి అవసరాల కొరకు మాత్రమే విడుదల చేసినట్లు ఎన్ఎస్పిడి ఈ రామారావుతెలిపారు.పత్రికా ప్రకటన ద్వారా శుక్రవారం ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నుండి 1300 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.సాగర్ జలాలు అడుగంటడం వలన నీటి అద్దడి ఎక్కువ ఉన్నదని కావున జలాలను తాగునీటికి ఉపయోగించుకో వాలన్నారు. నియోజకవర్గంలోని ఈపూరు, బొల్లాపల్లి, శావల్యాపురం, నూజెండ్ల, వినుకొండ మండల పరిధిలో చెరువులు, వాగులు, కుంటలను ఉన్న సాగర్ జలాలతో నింపుకోవాలని సూచనలు ఇచ్చారు. సాగర్ జలాలను వృధా చేయకుండా మంచి నీటికే ఉపయోగించుకోవాలన్నారు.

# ఐదేళ్లలో వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని దోచేశారు

## జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** ఐదేళ్ల వైసీపీ పాలనపై కూటమి ప్రభుత్వం విడుదల చేస్తున్న శ్వేత పత్రాల్లో నాటి పాలన అవినీతి, దోపిడీ పెద్ద ఎత్తున తదితర అంశాలు వెలుగులోకి వస్తున్నాయని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకాలపై ఇప్పటివరకు విద్యుత్తు, అమరావతి, పోలవరం, గనులు, మద్యం, శాంతిభద్రతలపై శ్వేతపత్రాలు విడుదల చేశారని, . ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రాల్లోని అంశాలపై దర్యాప్తు జరిపించాలని కోరారు. . దోపిడీకి సహకరించిన అధికారులపై విజిలెన్స్, సీబీఐ, ఈడీలతో దర్యాప్తు జరిపించి వారిపై చర్యలు తీసుకోవాలి కోరారు.

**వేల కోట్ల దోపిడిపై విచారణ జరిపించాలి.....**

బటన్ నొక్కుతున్నామంటూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలను మభ్యపెడుతూ వేల కోట్లు దోచుకున్నారని, తధా రాజా అన్న రీతిలో మంత్రుల నుంచి ఎమ్మెల్యేలు, కిందిస్థాయి అనుచరుల వరకు అన్ని రంగాల్లో దోడిడికి పాల్పడ్డారని బాలాజి మండి పడ్డారు. వైసీపీ పాలనలో దోపిడిని సైతం రాజమార్గం చేశారని పేర్కొన్నారు. పేదవాడి భూమిని భక్షించేలా ఏ పీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తెచ్చారని, అసైండ్ భూముల సవరణ చట్టం పేరుతో పేదలకే లబ్ధి... అంటూ ధర్మ సూక్తులు చెబుతూ వందల ఎకరాలు స్వాహా చేశారని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలు, కొనుగోళ్లలో ఎన్నో దారుణాలు జరిగాయని తెలిపారు జగన్ ల్యాండ్, శాండ్, మైనింగ్, లిక్కర్‌లో మొత్తం లూటీచేశారని విమర్శించారు. కొంతమంది పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్య పునాదులైన శాసన, కార్యనిర్వాహక, న్యాయ, మీడియా వ్యవస్థలపై దాడులు చేశారని విమర్శించారు. దాడులు, అత్యాచారాలు, దారుణాలు, అకృత్యాలు జరుగుతున్నా జగన్ పట్టించుకున్న పాపన పోలేదన్నారు. జగన్ పాలన కాలంలో జరిగిన ప్రతి అవినీతిపై విచారణ జరిపించాలని, భవిష్యత్తులోనూ ఏ అధికారి, ఏ ప్రజా ప్రతినిధి ప్రజాధనం లూటీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బాలాజి కోరారు.

## మంచినీటి చెరువులను పరిశీలించిన కమిషనర్ గోవిందరావు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నాగార్జున సాగర్ రైట్ కెనాల్ అధికారులు మంచి నీటి అవసరముల కొరకు నీటిని విడుదల చేయగా కెనాల్ ద్వారా ది.21.07.2024 రాత్రి 9.00 గం లకు చిలకలూరిపేట చెరువులకు నీరు వచ్చుట జరిగినది. ముందుగానే అధికారుల సూచనల మేరకు మరియు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశముల మేరకు చెరువులను నింపుటకు 620 హెచ్ పి కెపాసిటీతో డీజిల్ మోటార్లు, ఎలక్ట్రికల్ మోటార్లు, ఇసుక బస్తాలు, తూముల వద్ద కాపలా కొరకు మనుషులను మరియు తదితర ఏర్పాట్లు చేయుట జరిగినది. సదరు ఏర్పాటులను శ్రీయుత కమిషనరు పరిశీలించి నీరు వృధాగా పోకుండా చెరువులను నింపు ప్రక్రియలో జాగ్రత్తగా ఉండాలని, నీరు పట్టు సమయములో చేపల వేటకు అనుమతి ఇవ్వకుండా మరియు అనుమతి లేకుండా ఎవరు చెరువు పరిసర ప్రాంతముల యందు తిరగకుండా పహారా కాయుటకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించియున్నారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రమణ , అసిస్టెంట్ ఇంజనీర్ చల్ల శ్రీనివాస రావు పాల్గోనియున్నారు

## విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ



పెదకూరపాడు మేజర్ న్యూస్ : పెదకూరపాడు జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి అయిన హైదరాబాద్ జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ అధినేత అత్తోట మురళి ముకుంద్ శుక్రవారం 3,4,5 తరగతుల 72 మంది విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ మాట్లాడుతూ పాఠశాల నాకేమీ ఇచ్చిందని కాకుండా పాఠశాలకు నేనేమి చేశాను అని ఆలోచించే కొందరిలో ముకుంద్ ఒకరని వారి సేవలను కొనియాడారు. గతంలో కూడా పాఠశాలకు అదనపు గదులను నిర్మించడానికి ఆర్థిక సాయాన్ని అందించాలని తెలిపారు. అనంతరం రాయపూడి సాంబశివరావు మాట్లాడుతూ డిజిటల్ క్లాస్ రూమ్, లైబ్రరీ పుస్తకాలు, బెంచీలు, ఇలా ఎన్నో విధాలుగా పాఠశాలకు సహకార అందించిన ముకుంద్ ఎందరికో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# సత్తెనపల్లిలో భయానక వాతావరణం





- కార్యకర్తలపై హత్యాయత్నం, దిమ్మెలు పగలగొట్టడం, ద్విచక్ర వాహనాలు తగలబెట్టడం.. తీవ్రమైన దుర్మార్గం
- నియోజకవర్గ రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని దౌర్జన్యకాండ ఇది
- సీనియర్ మాజీ మంత్రి, శాసనసభ్యులు కన్నా ఖండించకపోవడం దారుణం
- మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించిన వైఎస్ఆర్సిపి నేతలు నిమ్మకాయల, చిట్టా, పక్కాల

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్యకర్తలపై హత్యాయత్నం, అక్రమంగా వైఎస్సార్ సిపి జెండా దిమ్మెలు ధ్వంసం చేయటం, ద్విచక్ర వాహనాలు తగలబెట్టడం వంటి దుర్మార్గపు చర్యలు జరుగుతున్నా సీనియర్ మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఖండించకపోవడం దారుణమని, నియోజకవర్గంలో భయానక వాతావరణం నెలకొందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, గుంటూరు ఏఎంసీ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ ఆరోపించారు. శుక్రవారం పట్టణములో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. పార్టీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు వైయస్సార్సీపి జెండా దిమ్మెలను ధ్వంసం చేయడం పట్ల నిరసనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించారు. అనంతరం ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని డి ఈ. కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నిమ్మకాయల పాత్రికేయులతో మాట్లాడుతూ వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఏర్పాటు చేసిన వైయస్సార్సీపి జెండా దిమ్మెలను కేవలం రాజకీయ కక్షతోనే మున్సిపల్ అధికారులు కూల్చివేశారన్నారు. అదే ప్రాంతంలో తెదేపా, కాంగ్రెస్.. ఇతర పార్టీలకు చెందిన దిమ్మెలు ఉన్న వాటన్నిటిని వదిలేసి మా పార్టీకి చెందిన వాటినే ధ్వంసం చేయటం దుర్మార్గమన్నారు. ఎలాంటి సమాచారం పార్టీకి ఇవ్వకుండా వాటిని తొలగించడం సరికాదన్నారు. నియోజకవర్గంలో అనేకమంది శాసనసభ్యుల హయాంలో ఎప్పుడు రాజకీయ కక్షపూరిత దాడులు దాష్టీకాలు జరగలేదని, ప్రస్తుతం జరుగుతున్న చర్యలను నియోజకవర్గ శాసనసభ్యులు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. 27 వేలకు పైగా ఓట్ల మెజార్టీ ని ప్రజలు మీకు ఇచ్చారంటే అభివృద్ధి పనులు చేసే ప్రజల హృదయాల సుస్థిర స్థానం సంపాదించుకోవాలే కానీ... జెండా దిమ్మెలు ధ్వంసం చేయటం సరికాదన్నారు. గ్రంధాలయాలు సంస్థ పూర్వ చైర్మన్ చిట్టా విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ అధికారం ప్రతి ఐదేళ్లకోసారి మారుతూ ఉంటుందని సీనియర్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. కార్యకర్తలపై దాడులు సరికాదన్నారు. కన్నాకు తెలియని రాజకీయం కాదని దుర్మార్గాలను ఖండించి ఆయన విలువ పెంచుకోవాలని సూచించారు. సీనియర్ న్యాయవాది పక్కాల సూరిబాబు మాట్లాడుతూ అనధికారికంగా జెండా దిమ్మెలు నిర్మించి ఉంటే అక్కడ ఉన్న అన్ని పార్టీలవి మున్సిపల్ అధికారులు తొలగించాల్సిందే అన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మా పార్టీ దిమ్మెలని తొలగించటం చట్ట విరుద్ధమన్నారు. ప్రజాదరణ కలిగిన పార్టీని దౌర్జన్యపూరితంగా అణిచివేయాలేరని ఇది గుర్తుపెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్ , కోటేశ్వరావు నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పలువురు కౌన్సిలర్లు , వైయస్సార్సీపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్యం పై సమీక్ష సమావేశం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు మునిసిపల్ కమీషనర్ సి.హెచ్.గోవిందరావు ఆధ్వర్యములో వార్డ్ శానిటేషన్ సెక్రెటరీ లు,వార్డు ప్లానింగ్ సెక్రటరిలు మరియు మేస్త్రీలు కి సమీక్షా సమావేశము నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమములో మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ కాలువలు పూడికతీత, సీజనల్ డీసీజెస్ గురించి యాక్షన్ ప్లాన్ రూపందించవలసినదిగా శానిటరీ ఇన్స్పెక్టర్ లకు తగు ఆదేశములు జారి చేసియున్నారు, అదే విధమగా ఎంక్రోచమెంట్ గురించి, ఖాళీ స్థలం యజమానులుకు నోటీస్‌లను జారి చేయవలసిందిగా సెక్రటరిలను ఆదేశించారు. ఫ్రైడే డ్రైడే రోజు ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా తెలియచేసారు.ప్రతి రోజు జరిగే గార్బేజ్ కలెక్షన్ గురించి, హోమ్ కంపోస్ట్ చేసే విధానం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో కమీషనర్ వెంట ఎన్విరాన్మెంట్ ఏఇ జ్యోతి ,మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ , రమణారావు గారు పాల్గున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఆరవ అంగన్వాడి కేంద్రాన్ని స్పెషల్ ఆఫీసర్ ధనలక్ష్మి పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టి భోజనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల, బాలింతల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత కలిగిన విద్యార్థులను గుర్తించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మున్ని తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం ప్రవీణ్ ఇచ్చిన ఆత్మీయ విందులో పాల్గొన్న ఎమ్మెల్యేలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదపరిమి గ్రామంలోని తన స్వగృహంలో పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ శుక్రవారం సహచర మిత్రులు, ఎమ్మెల్యే లకు ఆత్మీయ విందు ఏర్పాటు చేసి అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి , గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ , నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ బాబు , టిడిపి అధికార ప్రతినిధి జీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక ఫోన్ల రికవరి, కొత్త రికార్డు సృష్టించిన పేట పోలీసులు




**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:** సెల్‌ఫోన్లు పోయిన వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే వాటిని అందజేయటానికి ప్రయత్నిస్తామని అర్బన్ సీఐ పి రమేష్ తెలిపారు. శుక్రవారం సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఐదుగురు వ్యక్తులకు ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మొదటగా సెల్?ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి సీఈఐఆర్ పోర్టల్?లో తన వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. . ఒక్కసారి వివరాలు నమోదు చేసిన తర్వాత చోరీ అయిన ఫోన్?ను ఐఎంఈఐ నంబరు ద్వారా బ్లాక్ చేస్తారని, . వేరే సిమ్ కార్డు వేసినా సరే ఇట్టే పసిగట్టేస్తుందన్నారు.. ఆ విషయాలను పోలీసులకు తెలియజేస్తుందన్నారు. ఫోన్ల రికవరీలో అనుకున్న పురోగతి సాధించామని వెల్లడించారు. అతి తక్కువ కాలంలోనే అత్యధిక ఫోన్లు రికవరి చేసి చిలకలూరిపేట పోలీసులు కొత్త రికార్డు నెలకొల్పారు.

# కౌలుదారులు సాగుదారు పత్రం తప్పనిసరిగా తీసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి మురళి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** కౌలుదారులు తప్పనిసరిగా తమ తమ గ్రామాల్లోని రెవిన్యూ అధికారులును కలిసి పంట సాగుదారుపత్రం ను తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళి అన్నారు.. మండలంలోని దొడ్లేరు గ్రామంలో కౌలురైతులకు జరిగిన అవగాహనా సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై ప్రశాంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సాగుదారు హక్కు పత్రం ఉంటే కౌలురైతు పేరున ఈ పంట నమోదు, పంట నష్టపరిహారం, బ్యాంకుల రుణాలు, పంటల భీమా పథకం, పంట మద్దతు ధర తదితర ప్రయోజనాలు ఉంటాయన్నారు.ఈ విషయాన్ని గమనించి కౌలురైతులు పొలం యజమాని పట్టాదారు పాసుపుస్తకం నకలు, యజమాని ఆధార్ కార్డు నకలు, కౌలురైతు ఆధార్ నకలు, కౌలుదారు బ్యాంకు పుస్తకం నకలు, రెండు పాస్ ఫోటోలు, కౌలుకార్డ్ దరఖాస్తుతో గ్రామ రెవిన్యూ అధికారికి అందజేయాలన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తున్నట్లు చెప్పారు. భూసారా పరీక్షల నిమిత్తం గ్రామాల్లోని మట్టిని సేకరించి పరీక్షకు ప్రయోగ శాలకు పంపుతున్నట్లు తెలిపారు. రైతులు పంటలకు రసాయన మందులు, ఎరువులు వినియోగం బాగా తగ్గించి సేంద్రియ ఎరువులుని వాడాలన్నారు.అన్నీ గ్రామాలలో రైతుసేవా కేంద్రాల ద్వారా ఎరువులును సంరుద్దిగా ఉంచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. వేణుగోపాల్, రైతుసేవా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం క్రోసూరులోని నవత, కళ్యాణి ట్రాన్పోర్ట్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 80వేల విలువగల 110 లీటర్లు పిక్ అప్ అనే బయో మందులను గుర్తించారు. అమ్మకాల పత్రాలు చూపే వరకు అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశించారు. నకిలీ పురుగు మందులు, ఎరువులు గుర్తిస్తే మండల వ్యవసాయ అధికారులుకు సమాచారం ఇవ్వాలని ట్రాన్స్పోర్ట్ యజమానులకు చెప్పారు..

## నేడు పల్నాడు స్టూడెంట్ అండ్ యూత్ కల్చరల్ ఫెస్టివల్



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** ఈ నెల 27వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు ఎన్నార్టీ సెంటర్ లోని గ్రాండ్ వేంకటేశ ఫంక్షన్ హాలులో పల్నాడు స్టూడెంట్ అండ్ యూత్ కల్చరల్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఏవి శివయ్య, ఆంజనేయ రాజు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభిస్తారన్నారు. అతిథులుగా ఎమ్మెల్సీ లు మర్రి రాజశేఖర్, కె.ఎస్ లక్ష్మణ్ రావు పాల్గొంటారన్నారు. ఈ ఫెస్టివల్ లో సింగింగ్, ఫాన్సీ డ్రస్, ఏకపాత్రాభినయం, డ్యాన్స్ ఫోక్ , క్లాసికల్ డ్యాన్స్, మార్షల్ ఆర్ట్స్ లలో జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు వుంటాయాన్నారు.

## ధైర్యంగా ఉండు.. వైఎస్సార్‌సిపి అండగా ఉంటుంది

### దాడికిగురైన మోజెష్‌ను పరామర్శించిన నిమ్మకాయల, ఇతర నాయకులు



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో తీవ్రంగా గాయపడి డాక్టర్ మహేశ్వర్ రెడ్డి వైద్యశాలలో చికిత్స పొందుతున్న నందిగామ గ్రామ మాజీ వాలంటీర్ , వైయస్సార్సీపి సోషల్ మీడియా సభ్యుడు, పూర్వ మంత్రి అంబటి రాంబాబు కు ఫోటోగ్రాఫర్ గా పనిచేసిన మట్టుపల్లి మోజేష్ ను పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దళిత జాతి వర్గాలపై ఇలాంటి దాడులు సహేతుకం కాదన్నారు. ధైర్యంగా ఉండమని, వైఎస్ఆర్సి సిపి మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో చిట్టా విజయ భాస్కర్ రెడ్డి, పక్కాల సూరిబాబు, చల్లంచర్ల సాంబశివరావు, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవలో యూనియన్ బ్యాంక్ ముందుంటుంది: మేనేజర్ అన్వేష్ కుమార్



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** సామాజిక సేవలో యూనియన్ బ్యాంక్ ఎప్పుడూ ముందుంటుందని వెల్దుర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ దారా అన్వేష్ కుమార్ అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సమాజ సేవలో కార్పొరేట్ సంస్థల బాధ్యతలు గురించి ఆయన మాట్లాడుతూ 1992లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సమాజ సేవలో కార్పొరేట్ సంస్థలు పాల్గొనాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అందులో భాగంగా శుక్రవారం వెల్దుర్తి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,హారిక ఈ టెక్నో స్కూల్ పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కస్తూర్బా పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని తెలపడంతో త్వరలో ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.తద్వార ప్రజలకు కూడా సేవా తత్వం ఏర్పడడంతోపాటు సమాజంలోని ప్రజలు చైతన్యవంతులు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది టీవీజీఎస్ నారాయణ చారి, ప్రవీణ్ పాండే, క్యాషియర్ మంగమ్మ,పి భవాని,సంతోషం, సుధాకర్,పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అందించే పాడి గేదెల సంరక్షణకు షెడ్లు ఏర్పాటు చేసుకోండి: ఏడి సారథి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా ఉపాధి హామీ కార్డు కలిగిన రైతులు గేదల, ఆవుల, గొర్రెల పెంపకం దారులు గోకుల్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ షెడ్ల నిర్మాణాన్ని వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడి సారథి కోరారు. 30% లబ్ధిదారు చెల్లిస్తే మరో 70 శాతం సబ్సిడీ ఉంటుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని క్రోసూరు పెదకూరపాడు మండల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.

## కారంపూడి అంగన్‌వాడీ సెంటర్‌లో తనిఖీలు



**కారంపూడి మేజర్ న్యూస్:** ది 26-07-2024న శ్రీయుత జిల్లా కలెక్టర్ పల్నాడు వారి ఉత్తర్వులు మేరకు మండల ప్రత్యేక అధికారి శ్రీ జి. జోసెఫ్ కుమార్, కారంపూడి లోని అంబేద్కర్ కాలనీ అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగినది. పిల్లలకు ఇచ్చే కిట్లు పిల్ల తల్లులకు కిట్లు పంపిణీ, భోజనం పరిశీలించుట జరిగినది. ఈకార్యక్రమములో ఎంపీడీఓ, సీడీపీఓ మరియు సూపెర్వైజర్ పాల్గొన్నారు.

# హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ బొడ్డపాటి దాసు





**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:** హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాస్ తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని నాదెండ్ల మండల కేంద్రంలో ఉన్న మహిళా శిశు సంక్షేమ కార్యాలయంలో శుక్రవారం అంగన్వాడి టీచర్లకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బొడ్డపాటి దాస్ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్బంగా మానవ హక్కులు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, ఆన్లైన్లో మోసాలు, బాల కార్మిక వ్యవస్థ రద్దు, బాల్యవివాహేల వ్యవస్థ రద్దు, పోక్సో చట్టము, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అథారిటీ చట్టము, సమాచార హక్కు చట్టం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టలపై అవగాహన కల్పించారు. అనంతరం నాదెండ్ల మండల ఎంపీడీవో జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ మానవ హక్కులు అనేది మన జాతీయత, నివాస స్థలం, లింగం, జాతీయ లేదా జాతి మూలం, రంగు, మతం, భాష లేదా మరేదైనా హెూదా ఏదైనా మానవులందరికీ స్వాభావికమైన హక్కులు. వివక్ష లేకుండా మనమందరం మానవ హక్కులకు సమానంగా అర్హులన్నారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అడపా అశోక్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం పౌరులందరూ సమానమే అని, రాజ్యాంగం ద్వారానే న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ అన్ని ఏర్పడతాయని, దీని ద్వారానే రిజర్వేషన్లు ఇతర సౌకర్యాలు కల్పించారని అన్నారు.ఎవ్వరినీ బానిసగా చేసుకోవడానికి వీల్లేదు. బానిసత్వాన్ని, బానిస వ్యాపారాన్ని అన్ని రూపాల్లో నిషేధించాలనే, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన హక్కులను కల్పించవలసిన సంబంధిత ప్రభుత్వాలు అధికారులు అమలు పరచటం లో ఉద్దేశం పూర్వకంగా తాత్సారం చేసినట్లయితే వాటిని పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఉందని. పౌరులందరికీ సమాన హక్కులు కల్పించటం లో అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కన్వీనర్ గుంజి వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయని ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు. పల్నాడు జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సెక్రటరీ షేక్ దరియావలి మాట్లాడుతూ మానవ హక్కుల పట్ల నిర్లక్ష్యం, తిరస్కారాలు క్రూరమైన దుష్కృత్యాలకు కారణమయ్యాయి. ఇవి మానవాళి అంతరాత్మకు గాయం చేశాయి. భావప్రకటనా స్వేచ్ఛ, విశ్వాసాల విషయంలో స్వేచ్ఛ, భయం నుంచి, లేమి నుంచి విముక్తిని పొందే స్వేచ్ఛ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించుకోవడం ప్రజలందరి అత్యున్నత ఆకాంక్ష. నిరంకుశత్వానికి, అణచివేతకు వ్యతిరేకంగా మనుషులు చిట్టచివరి మార్గంగా తిరుగుబాటును ఆశ్రయించకుండా ఉండాలంటే మానవ హక్కులను చట్టబద్ధ పాలన(రూల్ ఆఫ్ లా)తో రక్షించాలి. అవగాహన సదస్సుల ద్వారా అవి సాధ్యపడతాయన్నారు. పల్నాడు జిల్లా కన్వీనర్ పూనూరి కృష్ణకుమారి మాట్లాడుతూ మహిళల హక్కుల పై అవగాహన కల్పించారు.అనంతరం సిడిపిఓ శాంతకుమారి మాట్లాడుతూ హక్కులు తెలుసుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతని, వాటిని ఇతరులకు తెలియజేయడం మన కర్తవ్యం. మనం హక్కుల్ని పొందాలంటే హ్యూమన్ రైట్స్ వల్లే మన హక్కులు మనం ఎలా పొందాలో తెలుస్తుందని తెలిపారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ ని సభ్యులందరూ కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ కోఆర్డినేటర్ రెజినా. సిడిపిఓ శాంతకుమారి అడిషనల్ సిడిపిఓ నిర్మలారాణి. మూడు మండలాలు చెందిన సూపర్వైజర్లు సిడిపిఓ కార్యాలయ సిబ్బంది. చిలకలూరిపేట హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కొచ్చర్ల చందు, హ్యూమన్ రైట్స్ పట్టణ సెక్రెటరీ పెనుమాల మనోహర్.చిలకలూరిపేట నియోజకవర్గ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు సుందర్ బాబు పాల్గొన్నారు.

## ఆకస్మిక పారిశుద్ధ్య తనిఖీ చేసిన కమిషనర్ గోవిందరావు శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశముల మేరకు మునిసిపల్ కమీషనర్ సిహెచ్. గోవిందా రావు పారిశుధ్యం పై వార్డు లలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్బంగా కమీషనర్ పట్టణము లోని 22,23,వార్డులలో పర్యటించడము జరిగినది అదే విధముగా సంబంధిత సిబ్బంది కి పట్టణము లో పారిశుధ్య నిర్వహణ పై ఎటువంటి నిర్లక్ష్య ధోరణి లేకుండా విధులు నిర్వర్తించాలి అని తెలియజేసారు ప్రజల వద్ద నుండి ఏవైనా ఫిర్యాధులు వచ్చినచో వెంటనే వాటిని పరిష్కరించవలసినదిగా తెలియజేసారు ఈ కార్యక్రమము లో కమీషనర్ వెంట శానిటరి ఇన్స్పెక్టర్లు శానిటరి సెక్రట్రి లు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అవగాహన, గ్రామసభలు



**కారంపూడి, కారంపూడి :** మండలంలో కారంపూడి పేట సన్ని గండ్ల, నరమాలపాడు గ్రామాలలో ఈరోజు ప్రత్యేక గ్రామసభలు 100% మరుగుదొడ్లు జలజీవన్ మిషన్ సీజనల్ వ్యాధులు పై నిర్వహించడం జరిగింది. ఈ సభలలో కారంపూడి గ్రామపంచాయతీలో 100% మరుగుదొడ్లు ఏర్పాటు చేయటం జరిగిందని, అదేవిధంగా నరమాలపాడు, పేట సన్నగండ్లలో కూడా మరుగుదొడ్లు ఏర్పరచుకొని, సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా నమోదు కావాలని కోరారు. అదేవిధంగా ఈ మూడు గ్రామాలలో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభించి ఇంటింటికి త్రాగునీటిని కుళాయిల ద్వారా పంపిణీ చేస్తామని, వర్షాకాలమైనందున సీజనల్గా వచ్చే వ్యాధులను అరికట్టడానికి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆహారానికి ముందు తర్వాత చేతులు శుభ్రంగా కడుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా నరమాలపాడు, కారంపూడి, పేట సన్నెగండ్ల గ్రామ పెద్దలు మునుగోటి సత్యం, పున్నయ్య, బాలు నాయక్, మస్తాన్ జానీ, కటికల బాలకృష్ణ, తోట నరసింహారావు, జక్కా నరసింహారావు, చావా వీరాంజనేయులు, దొడ్డ లక్ష్మీనారాయణ మొదలైన గ్రామ పెద్దలు, గ్రామాలలో తమ వంతు సహకారం అందిస్తామని అధికారులుపనిచేసి, గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సభలలో పంచాయతీ కార్యదర్శులు కాసిన్య నాయక్,రవీంద్ర స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లింగయ్య, రాజు నాయక్ ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుకు దగ్గరగా ఉండు డ్రగ్స్‌కు దూరంగా ఉండు

## నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ



**కారంపూడి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, కారంపూడి పట్టణంలో నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలను కమిటీ సభ్యులు సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ కిట్స్ సక్రమంగా అందాయో లేదో విద్యార్థులను అడిగితెలుసుకున్నారు.పాఠశాలలో తరగతి గది, వసతిగృహం ఒకటే ఉండటం, ఒక్కొక్క గదిలో 25 మంది విద్యార్థులు ఇరుకుగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ను సంప్రదించగా బాలుర నూతన వసతిగృహం ఆరు కోట్లతో నిర్మించడం జరిగిందని, ప్రహరీ గోడ, పాఠశాలకు రోడ్డు నిర్మాణం,అన్నీ వసతులతో వసతి గృహం నిర్మాణం పూర్తయితే విద్యార్థులను అక్కడకు మార్చడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో టీజీటీ ఉపాధ్యాయులు ఉన్నారు, కానీ పిజిటి ఉపాధ్యాయులు లేరని, వర్కర్లకు నలుగురు ఉండాల్సి ఉండగా ఇద్దరే ఉన్నారు, 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో గురుకుల పాఠశాల విద్యార్థి 569 మార్కులు వచ్చాయని ,పిజిటి ఉపాధ్యాయులను నియమిస్తే విద్యార్థులు ఇంకా అత్యధిక మార్కులు తెచ్చుకునే అవకాశం ఉంది.పాఠశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్,అటెండర్ పోస్టు ఒకటి అవసరమై ఉన్నది. విద్యార్థులకు కాస్మోటిక్స్ అనగా సబ్బులు, నూనెలు, షాంపూలు మొదలైనవి గత రెండేళ్ల నుండి విద్యార్థులకు ప్రభుత్వం అందించడం లేదని, విద్యార్థుల హెయిర్ కటింగ్ నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం లేదని విద్యార్థులు వాపోయారు. ఈ సందర్భంగా విద్యార్థులను కమిటీ సభ్యులు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యువత మాదకద్రవ్యాలైన గంజాయి, కోకైన్,హెరాయిన్, డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడకుండా విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, చక్కగా చదువుకొని ఉన్నతవంతులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ యాంటి క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు గరికపాటి శంకర్రావు, ఉపాధ్యక్షుడు. చీదెళ్ల మల్లికార్జునరావు, జాయింట్ సెక్రెటరీ.కాకుమాను శ్రీనివాసరావు, కోశాధికారి. కోట బాబురావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాలా వరప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, వార్డెన్, ఏఎన్ఎం,పిఈటి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగమే కార్గిల్ విజయ దినోత్సవం



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** అమరవీరుల త్యాగమే కార్గిల్ విజయోత్సమని ఆర్యవైశ్య సంఘం తెలిపారు . నగర పంచాయతీలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా ఆర్యవైశ్య అమరులైన, గాయపడిన యుద్ధ వీరులని స్మరించుకుంటూ, నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటుంది. భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలకు, ధైర్యానికి, త్యాగాలకు నివాళులర్పిస్తుంది. కార్గిల్ విజయ్ దివస్ 2024 ప్రత్యేకమైనది. ఎందుకంటే ఈ ఏడాది మనం జరుపుకునే కార్గిల్ విజయ్ దివాస్ 25వ వార్షికోత్సవాన్ని సూచిస్తుందని , ఈ రోజున మన జాతి గౌరవం కోసం పోరాడిన వీరులకు నివాళులు అర్పిస్తూ కార్గిల్ విజయం ప్రాముఖ్యతను, యుద్ధాన్ని ఆవిష్కరించిన సంఘటనలను ప్రతిబింబిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు మాశెట్టి సాత్విక్ ,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి రమేష్ ,కౌన్సిలర్ బాదం నరసింహారావు ,దాచేపల్లి సుబ్బారావు ,చింతా వెంకటేశ్వర్లు, మువ్వల మనోజ్, గుండా రమేష్,దేవరశెట్టి చంద్రశేఖర్, ఆతుకూరి అమర్, దేవరశెట్టి బాలు,దేవరశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అంగన్వాడి స్కూల్లో పరిశీలన

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని పాత చెరుకుంపాలెం గ్రామంలో అంగన్వాడి స్కూలు, ఎంపీపీ పాఠశాలను మండల స్పెషల్ ఆఫీసర్( పులిచింతల ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ ) వరదా సుబ్బారావు పరిశీలించి పాఠశాలలో విద్యార్థుల భోజన సదుపాయాలు, రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి చిట్టిబాబు ని పారిశుద్ధ్య పనులు, డ్రైనేజీ, శానిటేషన్ గురించి మాట్లాడినారు. వీఆర్వో యోగయ్య తో మాట్లాడి విద్యార్థులకు సంబంధించిన ఇన్కమ్ , క్యాస్ట్ సర్టిఫికెట్లు సరైన టైంలో ఇవ్వాలని సూచించారు.

## రోగులను పరామర్శించిన మేనేజర్ రమణ

**వినుకొండ మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు జివి ఆంజనేయులు స్థాపించిన శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్,శంకర్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఈనెల 14న పట్టణంలో ఉచిత మెగా కంటి శుక్లాల క్యాంప్ నిర్వహింటం జరిగింది.ఈ క్యాంప్‌లో 1873 మందికి ఆపరేషన్ అవసరం ఉందని డాక్టర్లు నిర్ధారించారు.ఈ సేవలో భాగంగా, వారిని విడతలవారీగా శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ హాస్పిటల్ కి పంపించి ఆపరేషన్లు చేయిస్తున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం హాస్పటల్ వద్దకు వెళ్లిన శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జివి రమణ రావు అక్కడ ఉన్న ఆపరేషన్ చేయించుకున్న వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఉచిత కంటి శుక్లాల క్యాంప్ ద్వారా ఎంతోమంది పేద

## డయేరియా, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- పంచాయతీ రాజ్ వైద్యశాఖ సమయంతో పని చేయాలి
- గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలి
- ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ప్రసాద్ రావు, డాక్టర్ అన్వేష్





**మాచవరం మేజర్ న్యూస్ :** డయేరియా , సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మాచవరం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ప్రసాద్ రావు అన్నారు. సీజనల్ వ్యాధులు పరిరక్షణ కొరకు శుక్రవారం అయిన మండల కేంద్రమైన మాచవరం లోని పశువైద్యశాల పరిసర ప్రాంతాలలో గృహాలను సందర్శించారు. ప్రజా ఆరోగ్య విషయంలో పంచాయతీరాజ్ వైద్య శాఖల సమన్యంతో పని చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి డయేరియా సీజనల్ వ్యాధులపై సర్వే నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్యశాల సూపర్వైజర్లు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యవేక్షణ చేస్తూ, ఎవరికైనా అనారోగ్య పరిస్థితులు ఉన్న వెంటనే వైద్యశాలకు తీసుకురావాలన్నారు. డయేరియా లక్షణాలు ఉన్న, సీజనల్ వ్యాధులు ఏమైనా ఉన్నా మాచవరం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చి వైద్య సేవలు అందిస్తామన్నారు. ఇటీవల వర్షాలు ఎక్కువగా పడటంతో జ్వరాలు విరోచనాలతో ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు జరుగుతున్నాయన్నారు. క్లాపు మిత్రులు ఎప్పటికప్పుడు కాలంలో చెత్త నిలువ కాకుండా చూడాలని, మురికి కాలువలు శుభ్రం చేయించి, మురికి నీరు పారుదల అయ్యేది విధంగా చూడాలన్నారు. త్రాగునీటిని శాంపిల్ సర్వే కి పంపించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అన్వేష్, సూపర్వైజర్ జి సంధ్య కుమారి, ఏఎన్ఎం లక్ష్మి, మాచవరం సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజీని కలసిన యువనేత డాక్టర్. కోడెల శివరామ్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం శుక్రవారం గుంటూరు రేంజ్ ఐజీ శ్రీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఐపిఎస్ ని గుంటూరు ఐజీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. పల్నాడు జిల్లాలో శాంతిభద్రతలు, ఇతర అంశాలపైనా చర్చించినట్లు తెలియజేశారు.

## అన్ని గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమంలు నిర్వహించాలి

**క్రోసూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్నీ గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమంలు నిర్వహించడం, అంటువ్యాధులు ప్రభాలకుండా నిర్నిత కార్యక్రమంల పర్యవేక్షణ కొరకు వచ్చే నెల 10వ తేది వరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ టీ. కె. వెంకటరమణ తెలిపారు.ఎప్పటికప్పుడు నివేదికలు రూపొందించడం, ఫిర్యాదులు స్వీకరించిడం, పంచాయతీ కార్యదర్శులుకు తెలియజేసి పరిష్కరించడం, సూచనలు తెలియజేయడం కంట్రోల్ రూమ్ విధి అన్నారు.వ్యవసాయ సహాయకులు కె. సందీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఖాజావలి, సోషల్ వెల్ఫేర్ అండ్ ఏద్యుకేషనల పహాయకులు షేక్. అఫ్రోజ్ కంట్రోల్ రూంలో ఉంటారన్నారు. మండల పరిషత్ పరిపాలన అధికారి ఎస్.స్వరూపరాణి ఈ కార్యక్రమంను పర్యవేక్షణ చేయనున్నారని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ పరిరక్షణ మండలి జనరల్ సెక్రెటర్ నియామకం



**శావల్యాపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన మల్లవరపు రవికుమారుకు విజయవాడ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుల్ల రాజారావు చేతుల మీదుగా శుక్రవారం స్టేట్ జనరల్ సెక్రెటరీగా నియామక పత్రం అందజేయడం జరిగింది.శావల్యాపురం మండలం కారుమంచి గ్రామానికి చెందిన మల్లవరపు రవికుమార్ గతంలోసంఘంలో అనేక పదవులు అధిరోహించడం జరిగింది.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడు ఎస్సీ ఎస్టీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వము నుండి వచ్చే సంక్షేమ పథకాలను రాష్ట్రవ్యాప్తంగా వెనకబడ్డ ప్రాంతాల ప్రజలకు అందేలా చూస్తానని ఆయన అన్నారు.ఎస్సీ ఎస్టీల్లో ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వెంటనే అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి పాటుపడతానని ఆయన హామీ ఇచ్చారు.

## వరి పంటలో విత్తన శుద్ధి పై అవగాహన. మండల స్పెషల్ ఆఫీసర్

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని వేమవరం గ్రామ రైతు సమాచార కేంద్ర%శీ%లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంట లో విత్తనశుద్ధి పై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బి.శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ వరి పంట లో విత్తనశుద్ధి ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం ప్రత్తి పంట క్షేత్రాన్ని దర్శించి ప్రస్తుతం ప్రత్తి పంట లో చీడ పీడలు గురించి చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించి, రసం పీల్చే పచ్చదామ నివారణకు దయోమిథాక్సమ్ 0.2 గ్రా.లేదా పిప్రోనీల్ 2 మీ. లీ ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్దతి లో వరి పంట లో ఆవు పేడ, పుట్ట మట్టి, ఆవు పంచకం, సున్నం తోటి విత్తనశుద్ధి గురించి ఎలా చేయాలో రైతులకు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కె. రామమ్మా , పకృతి వ్యవసాయ మండల కో - ఆర్డినేటర్ సునీల్,గ్రామ సర్పంచ్ పెరుగు రోశయ్య, గ్రామ నాయకులు కొలగాని శివ, వి.ఎ.ఎ . వంశీ, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బియ్యపు నిల్వలను స్వాధీనంలోకి తీసుకున్న తహశీల్దార్

**నాదెండ్ల, మేజర్ న్యూస్:** చిరుమామిళ్ల కమ్యూనిటీ హాల్ లో అక్రమంగా నిల్వ చేసిన ప్రజా పంపిణీ బియ్యం 28 1/2 బస్తాలు స్వాధీనం చేసుకున్న తాసిల్దార్ అష్రపున్నీసా బేగం, సీఎస్ డీటీ లక్ష్మణరావు. అక్రమార్కులు వేసిన తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించిన అధికారులు. పోలీసు బందోబస్తు మధ్య ఈ వ్యవహారంపై అధికారులు విచారణ చేపట్టారు.

## పోలవరం ముంపు బాధితులకు సహాయం అందించిన రోటరీ క్లబ్ ప్రతినిధులు




**తెనాలి మేజర్ న్యూస్ జులై 26:** పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామమైన వర రామచంద్రాపురం మండలం శ్రీరామగిరి గ్రామస్తులకు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపుర, తాడేపల్లి క్లబ్, మంగళగిరి క్లబ్ ,మరియు హైదరాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, వారి తరుపున బాధితులకు అవసరమైన టార్పాలిన్ పట్టాలు దోమతెరలు ఇతర ఆహార అవసరాలు అందించడం జరిగింది. ముంపు గ్రామ బాధితుల పరిస్థితులు చాలా బాధాకరంగా ఉన్నాయని. పంట పొలాలు మునిగిపోయి, ఇల్లు కూలిపోయి, వాళ్లందరూ అడవుల్లో గుట్టల మీద కొండల మీద తాత్కాలిక గుడిసెలు వేసుకుని వాటికి సరైన బొంగులు కానీ కప్పులు గాని లేకుండా ఉండటం చూసి ఆ మండల ఎంపీడీవో ఫణి కుమార్ రెడ్డి గారు కోరిన సహాయం మేరకు బాధితులకు కావలసిన సహాయం అందించటం జరిగిందని రోటరీ క్లబ్ ప్రతినిధులు ఒక ప్రకటనలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ ఎస్వి రాంప్రసాద్, క్లబ్ ప్రెసిడెంట్లు గాజుల శ్రీనివాస్ రావూరి రమేష్ ,ఈదర శ్రీనివాసరావు ,రోటరీ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ ఈదర వెంకట పూర్ణచంద్, వల్లూరి వెంకటేశ్వరరావు, సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత బంధు ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు




**తెనాలి మేజర్ న్యూస్ జులై 26:** చేనేత బంధు మాజీ శాసనసభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు ప్రగడ కోటయ్య గారి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఓబీసీ వైస్ చైర్మన్ గుర్రం ద్వారకా శ్రీను, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో గల బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమంలో 40 మంది వృద్ధులకు పండ్లు ,మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. తొలుత ఈ కార్యక్రమాన్ని జగడగుంటపాలెం ఎందుకలా ఐటిఐ కాలేజీ వద్ద ప్రకట కోటయ్య గారి విగ్రహానికి, పూలమాలలు వేసిన అనంతరం, ఆయన మాట్లాడుతూ ప్రగడ కోటయ్య గారు, చేనేత వర్గాల అభ్యున్నతికి పేద ప్రజల పక్షాన తన పోరాటం కొనసాగించారు అన్నారు ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఈ ఐటిఐ కాలేజీ ప్రాంతానికి ప్రగడ కోటయ్య నగర్ గా పేరు పెట్టడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా ప్రగడ కోటయ్య కుటుంబ సభ్యులకు అభిమానులకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ గుర్రం ద్వారకా శీను తన యొక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రగడ కోటయ్య అభిమానులు పాల్గొన్నారు.

## డ్రోన్లతో యాంటీ లార్వా స్ప్రే



**తెనాలి టౌన్ న్యూస్ జులై 26:** మలేరియా దోమల నివారణకు వాటి యొక్క లార్వాలను నిర్వీర్యం చేయడానికి ఖాళీ స్థలాల యందు మురుగు కాలువల యందు రూములతో యాంటీ లార్వా స్ప్రేలను వదలడం జరిగిందని, మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తాడిబోయిన రాధిక రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని నాలుగో వార్డు అందు గల బీసీ కాలనీలో, మరియు 23వ వార్డులో గల కొబ్బరి తోటల యందు దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా మన తెనాలి పట్టణంలోనే ఇలా డ్రోన్లతో వినూత్నంగా ఇలాంటి కార్యక్రమం చేయడానికి కృషిచేసిన కమిషనర్ మరియు ఎన్హెచ్ఓ లను చైర్ పర్సన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాలేపాటి హరి నాలుగో వార్డ్ కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు శానిటేషన్ మలేరియా విభాగ అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాయణంపై ఆధ్యాత్మిక ప్రవచనం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శుక్రవారం సంక్షిప్త రామాయణంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కె.వి. కోటేశ్వరరావు ప్రవచిస్తూ రామలక్ష్మణులు మాతంగాశ్రమంలో వింతలను తిలకించారన్నారు. అక్కడ ఏర్పడిన సప్తసాగర తీరాలలో స్నానం చేసి పితృదేవులకు తర్పణాలు విడచారన్నారు. అమంగళాలన్నీ నశించి శుభం కలుగబోతున్నదనే భావం వారికి కలిగిందన్నారు. పంపాసరస్సుకు చేరుకొని రంగురంగుల తామర, కలువ పూలతో అది రత్నకంబళంలా ఉందన్నారు. ఆ చుట్టుప్రక్కల అనేక చెట్లు పూసి, కాసి కన్నుల పండువుగా ఉన్నాయన్నారు. ఎన్నో పక్షులు, పూలతోను, నిర్మలమైన నీటితోను ఆ సరస్సు అతిమనోహరంగా ఉందన్నారు. సీత గుర్తుకు వచ్చి రాముడు మరల విచారించాడన్నారు. సుగ్రీవునికోసం ధాతుమండితమైన ఋష్యమూకపర్వతంవైపు సాగారంటు కిష్కింధకాండలోని రాముని సుగ్రీవుని మైత్రి గురించి సవివరంగా తెలియజేశారు.

# జగన్ పాలన అప్పుల్లో ప్రథమం

## వైసీపీ పాలనలోనే రాష్ట్రం ఎక్కువగా నష్ట పోయింది: మన్నవ మోహనకృష్ణ




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్ర విభజన కంటే గత ఐదేళ్ల వైసీపీ పాలనలోనే ఏపీ ఎక్కువగా నష్టపోయిందని, జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ పాలనలో రాష్ట్రం తేరుకోలేనంతగా ఆర్థిక విధ్వంసానికి గురైందని, అప్పుల్లో ప్రథమం, ఆస్తుల కల్పనలో అధమం, ఆదాయ సృష్టిలో శూన్యం అనే విధంగా రాష్ట్రాన్ని తయారు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టడం, స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించడం, కార్పొరేషన్ల పేరుతో అప్పులు చేసి విచ్చలవిడిగా తన అనుయాయులకు దోచిపెట్టడమే లక్ష్యంగా పరిపాలన సాగించారని ధ్వజమెత్తారు. కాంట్రాక్టర్లు, వ్యాపారులు బిల్లుల కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి మునుపెన్నడు లేనివిధంగా 25వేల కేసులు వేశారంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏస్థాయికి దిగజారిపోయిందో అర్థమౌతుందన్నారు. వైసీపీ హయాంలో పెంచిన పన్నులు, పెరిగిన ధరల వల్ల పేద, మధ్య తరగతి బ్రతుకులు తలకిందులయ్యాయని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని ప్రభుత్వాలు కలిపి చేసిన అప్పుల కంటే జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పు రెట్టింపుగా ఉందన్నారు. రాష్ట్రంలో తలసరి అప్పు రూ.1.44 లక్షలుగా ఉందని, వృద్ధిరేటు 13.2 శాతం నుంచి 9.5 శాతానికి తగ్గిందని తెలిపారు. స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారని, ప్రభుత్వ ఆస్తులను కూడా తాకట్టు పెట్టారని మోహనకృష్ణ మండిపడ్డారు. స్టేట్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ ద్వారా ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారని, 33 విభాగాల్లో ఉన్న సొమ్ము రూ.4700 కోట్లను మళ్లించారని అన్నారు. విశాఖలో రూ.1942 కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టానేరని, దాదాపు రూ.40 వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారని వెల్లడించారు. స్థానిక సంస్థల నుంచి రూ.3142 కోట్లు మళ్లాంచారని, డిస్కమ్‌ల నుంచి రూ.2166 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5243 కోట్లు మళ్లించి దోచుకున్నారని తెలిపారు. నాటి ప్రభుత్వ విచ్చలవిడి దోపిడిపై వెంటనే సీబీఐ విచారణ చేపట్టి కారుకులైన వారిని శిక్షించాలని కోరారు. వైసీపీ పాలనలో నాశనమైన వ్యవస్థలు, అన్ని రంగాల్లో జరిగిన భారీ అవినీతిపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు ప్రభుత్వ సంకల్పించిందని, ఇందులో భాగంగానే వేర్వేరు రంగాల్లో జరిగిన అవినీతి, వనరుల దుర్వినియోగంపై కూటమి ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేస్తోందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఎన్డీయే ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.

## రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి పెట్టండి: ఏపీ మా అధ్యక్షులు దిలీప్ రాజా



**తెనాలి రూరల్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, 24 క్రాఫ్ట్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ దర్శకులు దిలీప్ రాజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రూరల్ మండలం పెదరావూరులోని ఫిలిం స్టూడియోలో శుక్రవారం జరిగిన మా ఏపీ కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో సినీ పరిశ్రమ అభివృద్ధికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనపై ఒక రూట్ మ్యాప్ ను రూపొందించాల్సిందిగా కోరారు. గత ఐదేళ్లలో సినీ పరిశ్రమ ఏ మాత్రం అభివృద్ధి చెందకపోవడం శోచనీయమన్నారు మరోవైపు పైరసీ నిరోధక చట్టం అన్ని రాష్ట్రాల్లో నామమాత్రంగానే పనిచేయడం దురదృష్టకరమని అన్నారు సినిమాటోగ్రఫీ చట్టం 1952 ప్రకారం చట్ట విరుద్ధంగా సినిమాలను డౌన్లోడ్ చేయడం ,సినిమా హాల్లోనే రికార్డు చేయడం, క్యాం కార్డ్ పైరసీ లాంటివి ప్రసారం చేస్తున్న వెబ్సైట్లో వలన మన నెట్వర్క్ ట్రాఫిక్ పెరగడమే కాకుండా కోట్లు ఖర్చుతో సినిమా లను తీసి నిర్మాతలకు ఆర్థిక నష్టాలు కలుగజేస్తున్నా యని రిలీఫ్ రాజా పేర్కొన్నారు. సినిమా రిలీజ్ అయిన గంటల వ్యవధిలోనే సెల్ఫోన్లో దర్శనమిస్తుంటే దేశంలో పైరసీ ఎంత రాజ్యమేలుతుందో స్పష్టమవుతుందని ఆయనే వ్యాఖ్యానించారు .ఈ మేరకు మాబి ఏపీ ఆమోదించిన తీర్మానాన్ని ,కేంద్ర సమాచారమాత్రికి పంపినట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో నటుడు మిలటరీ ప్రసాద్, అమీర్ చౌధురి ,ఇంటూరి విజయభాస్కర్, న్యాయ సలహాదారుడు కనపర్తి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ అమరుల సేవలు మరువలేం: గుంటూరు తూర్పుఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** కార్గిల్ యుద్ధంలో విజయకేతనం ఎగరవేసి నేటికీ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అంబేద్కర్ భవన్ లో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. కార్గిల్ విజయ స్ఫూర్తిని అణువణువు నింపుకొని ప్రజలంతా దేశభక్తిని కలిగి ఉండాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. దేశ సరిహద్దులో తమ ప్రాణాలు ఫణంగా పెట్టి పాక్ దుశ్చర్యలను అడ్డుకొని మన సైనికులు దేశాన్ని కాపాడారని అన్నారు. నాటి సైనికుల పోరాట స్ఫూర్తి నేటి యువతకు, ఎన్సిసి క్యాడెట్ లకు ఆదర్శవంతం కావాలని పిలుపునిచ్చారు. అనను కూల వాతావరణంలో సైతం, తిండి, నీరు దొరకని ప్రదేశాలలో కూడా ఉంటూ దేశ రక్షణ చేస్తున్న సైనికుల త్యాగాలు మరువలేనివని అన్నారు. కార్గిల్ దివాస్ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో & సెంట్రల్ బ్యూరో ఆఫ్



కమ్యూనికేషన్ అడిషనల్ జనరల్ రాజేంద్ర చౌదరి, గుంటూరు కోల్ గ్రూప్ కమాండర్ ఎన్సిసి చంద్రశేఖర్, ఎల్టికోల్ ఏవో ఎన్సిసి 25( ఏ) బెటాలియన్ దీపక్ కుమార్ శర్మ,ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ రమేష్ చంద్ర, ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ మిత్రులకు సోనీ వర్క్ షాప్ కు ఆహ్వానము

**పొన్నూరు మేజర్ న్యూస్:** పొన్నూరు ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అందరూ ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కొరకు ది.27.07.2024 న శనివారం ఉ.10.30 గంటలకు స్థానిక షరాఫ్ బజార్ లోని పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు సోనీ వారి ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ జిలాని పేర్కొన్నారు. కావున ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు ఈ కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. అందరూ ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్లకు ఉచితమనీ. అందరూ సద్వినియోగం చేసుకో గలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనీ కంపెనీ వారు మారుతున్న కాలాను గుణంగా ప్రవేశపెట్టిన కెమెరాలు వాటి పనితీరుపై అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్లు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

